RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 469 మంగళవారం 17 జూన్ 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



# ఘర్షణబాద్!

ఓల్డ్ సిటీలో ఏం జరుగుతోంది...

దాడులు ప్రతిదాడులతో ఉద్రిక్తత

మతం ప్లకార్డులతో గోవధను తాకిన పాలిటిక్స్

పీక్స్‌కు చేరిన మత రాజకీయాలు

పెనుదూరం రేపుతున్న ప్రజాప్రనిధుల మాటలు

తెలంగాణలో హైదరాబాద్ అంటే విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు, కులాల కలయిక. గతంలో పాతబస్తీలో మతాల మధ్య ఘర్షణలు పీక్స్ లో ఉండేవి. ఒకరిపై ఒకరు దాడులు, ప్రతి దాడులతో ఉద్రక్త వాతావరణం నెలకొనేది. కానీ తరువాత కాలంలో ఆ పరిస్థితుల్లో క్రమంగా మార్పులు రావడం, మరీ ముఖ్యంగా మతం పేరుతో రెచ్చిగొట్టడం, హత్యలు, అత్యాచారలు చేయడం తగ్గడంతోపాటు రాజకీయ పార్టీలకు కూడా ఆ తరహా స్టఫ్ కూడా అంతగా దొరికేది కాదు. కానీ ప్రస్తుతం పాతబస్తీ చుట్టుప్రక్కల పరిస్థితులు చూస్తుంటే తిరిగి నిత్యం ఘర్షణల బాద్ గా హైదరాబాద్ ఓల్డ్ సిటీని మార్చేస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**హైదరాబాద్,** మతం అత్యంత సున్నితమైన అంశం. ఓ మతం మనోభావాలు దెబ్బతినేలా, మరో మతానికి చెందిన వారు వ్యవహరించకూడదు. అలా వ్యవహరిస్తే చట్టంతో కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కానీ పాతబస్తీలో తాజా పరిణామాలు చూస్తుంటే, విమర్శించే నోళ్లు , ఫిర్యాదులు చేసే చేతులు లైట్ తీసుకుందాం అనేలా రేవంత్ రెడ్డి సర్కారు వ్యవహిరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బక్రీద్ సందర్భంగా గోవధ భారీగా జరుగుతోందని, పాలిచ్చే ఆవులను సైతం దారుణంగా బలిచ్చేస్తున్నారంటూ విహెచ్‌పీ, హిందూ సంఘాలు లబోదిబోమన్నాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం బైక్ పై వెళుతూ చూడండి ఈ గోవధ దారుణం అంటూ వీడియో విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్ధించారు. కానీ జరగాల్సిన తంతులలో ఏ మార్పులేదు. గోవధను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైయ్యిందనే విమర్శలు కూడగట్టుకుంది. హిందువులపై మరో

మిగతా 2లో

# రెండు దశల్లో జనగణన




**2027 మార్చి 1 నాటికి పూర్తి**

**జన గణన'కు నోటిఫికేషన్**

**గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర హోంశాఖ**

**జనగణనతోపాటే కులగణన చేయనున్న కేంద్రం**

100 శాతం ఈసీ కీలక నిర్ణయం

# వెబ్ కాస్టింగ్


**అన్ని పోలింగ్ స్టేషన్లలోనూ వెబ్ కాస్టింగ్**

**పర్యవేక్షణకు రాష్ట్ర, జిల్లా,**

**అసెంబ్లీ స్థాయిల్లో కంట్రోల్ రూంలు**

**ప్రతీ కంట్రోల్ రూంకు ఒక్కో నోడల్ అధికారి**

ఈసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నూటికి నూరు శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్‌ను నిర్వహిస్తామని ప్రకటించింది. ఇప్పటివరకు ర్యాండమ్‌గా 50 శాతం పోలింగ్ స్టేషన్లలోనే వెబ్ కాస్టింగ్ జరిగేది. నిబంధన అమల్లోకి రానున్న తొలి రాష్ట్రంగా బీహార్ నిలువనుంది



2



# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం!

250 మంది సేఫ్

**సౌదీ విమానంలో ఎగసిన మంటలు**

**ల్యాండింగ్ సమయంలో టైర్ నుంచి ఎగసిన మంటలు**

**పైలట్ అప్రమత్తతతో సేఫ్ లాండింగ్**

2



# రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు

**ఆరు నెలల్లో రుణమాఫీ చేశాం**

**బీఆర్ఎస్ హయాంలోనే సర్పంచుల బిల్లులు పెండింగ్**

**ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశాం**

**వ్యవసాయంలో సోలార్ పంపుసెట్లు ఉపయోగించాలి**

**రైతు నేస్తం కేంద్రాలు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రుణమాఫీ చేయలేకపోతే మేం ఆరు నెలల్లోనే చేసి చూపించామని అన్నారు. హైదరాబాద్?లోని జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నుంచి కొత్త వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 1,034 రైతు వేదికల్లో రైతునేస్తం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఇకనుంచి ప్రతి

మిగతా 2లో

# జపనీస్ భాషను.. నేర్పించండి

**జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్**

**నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా నేర్పించాలి**

**34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలి**

**సీఎం రేవంత్ రెడ్డి**



# ...కళ్లు మూసుకున్నారా ?

హైదరాబాద్ మున్సిపల్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

అక్రమ నిర్మాణాల సమయంలో అధికారులు కళ్లు మూసుకొని తిరుగుతుంటారా


పన్నులు వసూళ్లు చేసేటప్పుడు వివరాలు తెలుస్తాయి

నిర్మాణం పూర్తయ్యాక కూల్చివేత పేరుతో డ్రామా...

అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయి :హైకోర్టు ఆగ్రహం

హైదారాబాద్: ప్రాంతాల వారీగా అధికారులున్నా, అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్న హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాల విషయంలో మున్సిపల్ అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణం పూర్తయ్యే వరకు మున్సిపల్ అధికారులు ఏం చేస్తారని ప్రశ్నించింది. నిర్మాణ సమయంలో అధికారులు కళ్లు మూసుకొని తిరుగుతుంటారా? అని ప్రశ్నిస్తూ మండిపడింది. కోర్టు ఆదేశాలు జారీ చేసిన తరువాత స్పీకింగ్ ఆర్డర్ ఇస్తారని, ఈలోగా అక్కడ భవన నిర్మాణం పూర్తవుతుందని

మిగతా 2లో



నేను తప్పు చెయ్యలేదు..

# తలదించుకునే ప్రసక్తే లేదు

**అక్రమ కేసుల్లో జైలుకు పంపాలనేది రేవంత్ ఆలోచన**

**తెలంగాణ కోసం అవసరమైతే మళ్లా జైలుకు పోతా!**

**ఏసీబీ విచారణ అనంతరం మీడియాతో కేటీఆర్**

**కేటీఆర్ సమూహశక్తి.. ముట్టుకుంటే భస్మమైతవ్**

**రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ స్ట్రాంగ్ వార్నింగ్**

2




# తొలి మహిళాడ్రైవర్‌కు సత్కారం

**మహిళలు ఏ రంగంలోనైన రాణించగలరు**

**ఆత్మవిశ్వాసంతో ముందుసాగుతూ ఆదర్శంగా నిలవాలి**

**మంత్రి పొన్నం ప్రభాకర్**



2

## అప్పుడు కళ్లు మూసుకున్నారా...

హైకోర్టు తెలిపింది. ఇక కూల్చివేత పేరుతో డ్రామా ప్రారంభిస్తారని, ప్రాంతాల వారీగా అధికారులున్నా, అక్రమ నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నించింది. పన్నులు వసూలు చేసేటప్పుడు మాత్రం ఆ భవనం వివరాలన్నీ తెలుస్తాయని వ్యాఖ్యానించింది. శేరిలింగంపల్లి గుట్టల బేగంపేటలో ఓ భవన నిర్మాణదారుడి పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌పై నిర్ణయం తీసుకునే వరకు యథాతథ స్థితి విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను జూలైకి వాయిదా వేసింది.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం!

ఢిల్లీ: సౌదీ అరేబియా నుంచి లఖ్‌నవూకు ఆదివారం వచ్చిన విమానం పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. పైలట్? సమయ స్ఫూర్తితో వ్యవహరించి సేఫ్ ల్యాండింగ్ చేయడంతో విమానంలోని 250 మంది హజ్ యాత్రికులు సురక్షితంగా బయపడ్డారు. ఇంతకీ ఏం జరిగిందంటేసౌదీ అరేబియా ఎయిర్‌లైన్స్ విమానం (నంబర్ 3112) శనివారం హజ్?యాత్రికులతో ఇండియాకు బయలుదేరింది. ఆదివారం ఉదయం 6.30 గంటలకు లఖ్?నవూలోని చౌదరి చరణ్?సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చింది. అయితే ల్యాండిగ్ సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో విమాన చక్రం నుంచి మంటలు, పొగ రావడం ప్రారంభమయ్యింది. ఇది గ్రహించిన పైలట్ చాలా సమయస్ఫూర్తితో వ్యవహరించారు. విమానాన్ని జాగ్రత్తగా రన్‌వేపై ల్యాండ్ చేసిన ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో పాటు భద్రతా సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీనితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చి, అందులోని ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.ప్రమాద సమయంలో సౌదీ విమానంలో 250 మంది హజ్ యాత్రికులు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విమాన చక్రం నుంచి నిప్పు రవ్వలు ఎగసిపడడంతో విమానాశ్రయంలో భయాందోళనలు నెలకొన్నాయి. కానీ వారందరూ సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మట్టి కరిపిద్దాం..



హైదరాబాద్, జూన్ 16: స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిగీసి కొట్లాడుతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ నేతల నుంచి కార్యకర్తల వరకు అందరూ ఈ ఎన్నికలపై గురిపెట్టాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులను చిత్తుగా ఓడించాలని పిలుపుని చ్చారు. 2019 జూన్ 21న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ప్రాజెక్టును ప్రారంభించి ఆరు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా కాళేశ్వరం గొప్పదనాన్ని ప్రజలకు తెలియచేయడానికి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఫార్ములా–ఈ కార్ రేసుకు సంబంధించి సోమవారం ఏసీబీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.40 వరకు ఎనిమిదిన్నర గంటలకుపైగా విచారణను ఎదుర్కొన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. తాను ఏ తప్పూ చేయలేదని, తల దించుకునే పని అస్సలే చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రతిష్ఠను ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయే పని చేశానే కానీ, తప్పు చేయలేదని స్పష్టంచేశారు. ఫార్ములా–ఈ కార్ రేసు గురించి నాలుగు గోడల మధ్య కాకుండా నాలుగు కోట్ల ప్రజల ముందు, అసెంబ్లీలో చర్చిద్దామంటే సీఎం రేవంత్‌రెడ్డి పారిపోయిండని విమర్శించారు. 'ఈ బద్నాం కార్యక్రమం ఇంకా ఎన్ని రోజులు నడుపుతావ్. నేను తప్పు చేయలేదు. నా నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు సాహసించని విధంగా లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధమని చెప్పా. రేవంత్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే రావాలని సవాల్ చేస్తే పారిపోయిండు' అని ఎద్దేవా చేశారు. ఫార్ములా–ఈ కేసులో ఏమీ లేకపోయినా మరోసారి పిలిస్తే చట్టాలను గౌరవించే వ్యక్తులుగా, న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా విచారణకు వచ్చినట్టు చెప్పారు.మొదటి సంవత్సరం ఫార్ములా–ఈ రేసు విజయవంతం కావడంతో రెండో సంవత్సరం కూడా హైదరాబాద్‌లోనే దానిని నిర్వహించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకున్నదని కేటీఆర్ తెలిపారు. అందులో భాగంగానే నిర్వహణ సంస్థ బ్యాంకు ఖాతాకు డబ్బులు పంపించాను తప్పితే ఒక్క రూపాయి కాదు కదా, పైసా అవినీతి కూడా జరగలేదని పునరుద్ఘాటించారు. ఇదే విషయాన్ని ఏసీబీ అధికారులకు వివరించానని తెలిపారు. 'ఇక్కడ్నుంచి పైసా అక్కడికి పోయింది. అది ఆడనే ఉన్నది. మరి అవినీతి ఎకడ ఉందని నేను అధికారులను ప్రశ్నిస్తే వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు' అని చెప్పారు. 'ఫైలు ఎటుపోయింది నువ్ కుడిచేతులకెళ్లి ఇచ్చినవా ఎడమ చేతిలకెళ్లి ఇచ్చినవా అని పనికిమాలిన ప్రశ్నలు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలే తప్ప వాటిలో విషయంలేదు' అని విచారణ తీరును ఎండగట్టారు. 'నేను మొన్ననే చెప్పినా, మళ్లీ చెప్తున్నా. ఇదొక లొట్టపీసు కేసు' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అసలు కరప్షనే జరగని ఓ తుపేల్, లొట్టపీసు కేసులో ఏసీబీని ఇన్వాల్వ్ చేయడాన్ని తన 26 ఏండ్ల పోలీస్ కెరీర్‌లో చూడనే లేదని మాజీ ఐపీఎస్ ప్రవీణ్‌కుమార్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు.

## ఘర్షణ బాద్ !

మతస్తులు రాళ్లు రువ్వుతుంటే పోలీసులు చర్యలు తీసుకోలేదనే బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నిరోజులు హిందువులపై దాడులు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఇంతేనంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అలా గోవధను తాకిన రాజకీయాలు మతం ఫ్లకార్డులను తగిలించి, మత రాజకీయాలను పీక్స్‌కు తీసుకెళ్తున్నాయి. తాజాగా మలక్ పేట్ ఘటన సైతం అగ్నికి ఆజ్యం పోసేలా మతాల మధ్య చిచ్చును పెట్టే మరో ఆయుధంగా మారింది. మలక్ పేట్, అస్మాన్ ఘాట్ లోని ఎలైట్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న బ్రహ్మనందం అనే వ్యక్తిపై కొందరు మైనార్టీ యువకులు దాడి చేశారు. బిల్డర్ మనుషులుగా చెప్పుకుంటూ విచక్షణా రహితంగా కొట్టారు. అడ్డుకోబోయిన మహిళలతో సైతం దురుసుగా ప్రవర్తించారు. సెల్లార్ లో అక్రమ నిర్మాణం అడ్డుకున్నందుకే ఓ హిందువును దారుణంగా కొట్టారని తెలయడంతో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్పాట్ కు వెళ్లారు. కలిసుందామా.. కలిసుందాం.. లేదా చంపుకుందామా.. చంపుకుందాం.. అంటూ తీవ్రస్థాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.మైనార్టీలను ఉద్దేశించి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. ఎమ్మెల్యే మాటలు మత సామరస్యం దెబ్బతినేలా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తినా, డోన్ట్ కేర్ అంటూ హిందువుల గొంతుగా బిజెపి నేతలు మాటల తూటాలు విసురుతున్నారు. ఇదే ఘటనపై తాజాగా బిజెపి నాయకురాలు మాధవిలత మరో అడుగు ముందుకేసి ఏకంగా గొడవ జరిగిన అపార్ట్మెంట్ ముందు గణపతి విగ్రహంతో చిన్న గుడి కట్టేశారు. ఇప్పుడు ఈ గుడి కూల్చండి చూద్దామంటూ సవాలు విసిరారు. హిందువులపై దాడులు చేస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు.ఇలా ఇటీవల కాలంలో రాష్ట్ర బిజెపిలో కీలక నేతలు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ దాడులపై మాత్రం ఎంఐఎం నేతలు ఎక్కడా నోరు విప్పడంలేదు. మరోవైపు బిఆర్ఎస్ కూడా మౌనమే నా భాష ఓ మూగ మనసా అంటూ చూస్తూ పోతోంది.పరిస్థితి చేయదాటక ముందే అదుపు చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మతం ముసుగులో దాడులు చేస్తే అది ఎవరైనా, చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామనే సంకేతాలు ఇచ్చిన ధాఖలాలు లేవనే అపవాదు మూటగట్టుకుంటోంది రేవంత్ సర్కార్. ఇదే అవకాశంగా తగ్గేదే లేదంటూ బిజెపి నేతలు హిందు పాలిటిక్స్‌తో ముందుకెళ్తున్నారు. ఈ మత చిచ్చు రాజకీయాలు చేస్తున్నది ఎవరు, ఎవరు అలా చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుని.. ఇక్కడితో ఆపకపోతే సామాన్య జనం బలవ్వాల్సిన పరిస్థితి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# రైతుల కోసం రూ.1.01 లక్షల కోట్లు ఖర్చు

మంగళవారం రైతునేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో రైతుల ముఖాముఖిని నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సర్పంచ్‌లకు బిల్లులు పెండింగ్ పెట్టింది గత ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. నేను సీఎం అయ్యేనాటికే సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిపోయిందని గుర్తు చేశారు. గత సీఎం అందినకాడల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చారని తెలిపారు. రిటైర్?అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్? చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని వివరించారు.వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని ఆనాడు పెద్దమనిషి చెప్పారని సీఎం రేవంత్ రెడ్డి దూషించారు. రైతులను వరి వేయొద్దని చెప్పిన పెద్దమనిషి తన ఫామ్?హౌస్?లో మాత్రం 150 ఎకరాల్లో వరి వేశారని, తన ఫాంహౌస్‌లో పండించిన వరిని క్వింటాల్‌కు రూ.4 వేల చొప్పున అమ్ముకున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు దొడ్డు బియ్యం తినట్లేదు, ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యం పక్కదారి పట్టిందని వివరించారు. సన్నబియ్యం తినే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రానికి సరిపడా సన్నబియ్యం కావాలంటే సన్నవడ్ల సాగును ప్రోత్సహించాలని భావించామని వివరించారు. అందుకే క్వింటాల్‌కు రూ.500 బోనస్ఇస్తూ సన్నవడ్ల సాగును ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మన రైతులు పండించిన సన్నవడ్లే సన్నబియ్యంగా పేదల కడుపు నింపుతోందన్నారు. వరి దిగుబడిలో ఇవాళ పంజాబ్?ను అధిమించి తెలంగాణ నంబర్?వన్?గా ఎదిగిందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా పథకాలను రద్దు చేసిందని గుర్తు చేశారు. పదేళ్ల పాటు వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం మళ్లీ వ్యవసాయ పరికరాలు, డ్రిప్?ను ఇస్తోందన్నారు. రైతులు వ్యవసాయంలో సోలార్ పంపుసెట్లను ఉపయోగించాలని సూచించారు. భూములకు అనుకూలమైన పంటలనే రైతులు పండించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## జపనీస్ భాషను నేర్పించండి

హైదరాబాద్: వసతుల కల్పనకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రం నుంచి రావల్సిన నిధులు, అనుమతుల వివరాలు ఇవ్వాలని, కేంద్ర మంత్రి నడ్డాను సంప్రదించి వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీలపై ఆయన సమీక్ష చేశారు. నర్సింగ్ కళాశాలల్లో జపనీస్ భాషను ఆప్షనల్‌గా నేర్పించాలని, జపాన్‌లో మన నర్సింగ్ సిబ్బందికి డిమాండ్ ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. మద్దతు ఇచ్చేందుకు జపాన్ ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉందని చెప్పారు. ఆసుపత్రుల్లో రోగులు, వైద్యులు, వేళలపై సమాచారం కోసం యాప్‌ను వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. ప్రతీ నెలా మూడో వారంలో కీలకమైన విద్య, వైద్య శాఖలపై సమీక్ష నిర్వహించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. తెలంగాణలోని 34 వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో పని చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని 26 మెడికల్ కళాశాలల్లో సదుపాయాలపై ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేసిన జాతీయ వైద్యమండలి జూన్ 18న దిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి, డీఎంఈని ఆదేశించింది. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్‌గా హాజరుకావాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన సీఎం కళాశాలల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు అధికారులతో కమిటీ వేయాలని ఆదేశాలు జారీ చేశారు. మూడు సంవత్సరాలల్లో అన్ని వసతులు సమకూర్చాలని, అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు.రైతుభరోసా, స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర అంశాలపై చర్చించారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో తొలి మహిళాడ్రైవర్‌కు సత్కారం

హైదరాబాద్, జూన్ 16 : ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌గా చేరిన వాంకుడోతు సరితను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం సచివాలయంలో సన్మానించారు. అవకాశాలు వస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణించగలరని ఆమె నిరూపించారని అభినందించారు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి, మరింత మందికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. మహిళలు అవమానాలను ఎదురొంటూ, అడ్డంకులను అధిగమించి విజయాలబాటలో ముందుకెళ్తున్నారని మంత్రి చెప్పారు.

## రెండు దశల్లో జనగణన

ఢిల్లీ: దేశంలో 16 ఏళ్ల తర్వాత చేపట్టనున్న జనగణనపై కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈసారి జనగణనతో పాటే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. దేశ 16వ జన గణనను 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది.మొత్తం రెండు దశల్లో జరగనున్న జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తి అవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొంది. జనగణనతో పాటు కుల గణననూ కూడా అదే సమయానికి పూర్తి చేయనుంది. ఇందుకోసం 2027 మార్చి 1ని రెఫరెన్స్ తేదీగా నిర్ణయించింది. అంటే ముందు రోజైన ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 12 గంటల కల్లా జన గణన పూర్తి కానుంది. అంతకుముందే 2026 ఏప్రిల్‌లోనే తొలి విడత హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. మంచు ప్రభావిత ప్రాంతాలైన లద్దాఖ్, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 2026 సెప్టెంబరు ఆఖరు నాటికే జన గణన పూర్తి కానుంది. ఈ ప్రాంతాలకు 2026 అక్టోబరు 1ని రెఫరెన్స్ తేదీగా ప్రకటించింది.జన గణన కోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదు చేసే వెసులుబాటు కూడా ఉంది. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు పేర్కొంది. జనాభా లెక్కల సన్నాహాలను సమీక్షించేందుకు జూన్15న దిల్లీలో జరిగిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సమావేశం జరిగింది. అందులో కేంద్ర హోం కార్యదర్శి, రిజిస్ట్రార్ జనరల్, భారత్ జనాభా లెక్కల కమిషన్(ఆర్జీ, సీసీఐ), ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జూన్ 16న జనగణన గెజిట్ నోటిఫికేషన్?ను విడుదల అవుతుందని ఆ సమావేశంలో అప్పుడే చెప్పారు. ఇప్పుడు నోటిఫికేషన్ విడుదలైంది.

## 100 శాతం వెబ్ కాస్టింగ్

డిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నూటికి నూరు శాతం పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్‌ను నిర్వహిస్తామని ప్రకటించింది. ఇప్పటివరకు ర్యాండమ్‌గా 50 శాతం పోలింగ్ స్టేషన్లలోనే వెబ్ కాస్టింగ్ జరిగేది. ఇక నుంచి అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ కోసం ఈసీ ఏర్పాట్లు చేస్తుంది."ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న ప్రతీచోటా పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ జరుగుతుంది. ఇంటర్నెట్ లేని చోట్ల వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీ లాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం" అని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. వెబ్ కాస్టింగ్ ఫుటేజీని తమ అంతర్గత అవసరాల కోసం మాత్రమే వినియోగించుకుంటామని స్పష్టం చేసింది. ఈమేరకు వివరాలతో కూడిన ఒక లేఖను దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులకు ఈసీ పంపింది. "ఇక నుంచి రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిల్లో తప్పకుండా ఒక్కో వెబ్ కాస్టింగ్ పర్యవేక్షక కంట్రోల్ రూం ఉండాలి. ఒక్కో కంట్రోల్ రూం నుంచి పోలింగ్ ప్రక్రియను లైవ్‌లో పర్యవేక్షించేందుకు ఒక్కో నోడల్ ఆఫీసర్‌ను నియమించాలి" అని లేఖలో ఈసీ నిర్దేశించింది.

"వెబ్ కాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాలను లైవ్‌లో నిశితంగా పర్యవేక్షించడమే ఈ ఏర్పాటు ప్రధాన లక్ష్యం. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్‌ను నోడల్ ఆఫీసర్లు ఒకటికి రెండుసార్లు చెక్ చేస్తుండాలి. ఇందుకోసం అవసరమైన మేరకు సిబ్బందిని ఆయా వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూంలకు కేటాయించాలి" అని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఏడాది అక్టోబరు – నవంబరులో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 100 శాతం వెబ్ కాస్టింగ్ నిబంధన అమల్లోకి రానున్న తొలి రాష్ట్రంగా బిహార్ నిలువనుంది.'ఇప్పటికే పోలింగ్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయిస్తున్నారు. ఇప్పటివరకు ర్యాండమ్‌గా దాదాపు 50 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించారు. ఇక నుంచి అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ జరుగుతుంది. ఈ యావత్ డిజిటల్ సమాచారం కేంద్ర ఎన్నికల సంఘం వద్ద భద్రంగా ఉంటుంది. ఈ సమాచారం ఎన్నికల సంఘం అంతర్గత అవసరాలకు ఉద్దేశించినదని, దాన్ని తనిఖీ కోసం ఎవరూ అడగరాదని' పేర్కొంటూ 2024 డిసెంబరులో ఎన్నికల చట్టంలోని ఒక నిబంధనను కేంద్ర సర్కారు సవరించింది. కేంద్ర ఎన్నికల సంఘం సిఫార్సు మేరకు '1961 –ఎన్నికల నిర్వహణ నియమావళి'లోని 93వ నిబంధనను అప్పట్లో కేంద్ర న్యాయశాఖ సవరించింది. దీని ప్రకారం పోలింగ్ కేంద్రాలతో ముడిపడిన డిజిటల్ రికార్డులను ఎవరూ అడిగి తీసుకోవడానికి వీలుండదు. తాజాగా పోలింగ్ కేంద్రాల 100 శాతం వెబ్ కాస్టింగ్ నిబంధన అమల్లోకి తెచ్చిన సందర్భంగానూ ఈసీ ఇదే విషయాన్ని గుర్తు చేసింది. వెబ్ కాస్టింగ్ ఫుటేజీ తమ అంతర్గత అవసరాలకు పరిమితమని తేల్చి చెప్పింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మనప్రజాప్రతినిధి//,చేర్యాల: జనగామ నియోజకవర్గం, చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య లభిస్తుందని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. ఆయన కుమారుడు అశ్వంత్ ను సోమవారం ఆకునూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆరవ తరగతిలో చేర్పించారు.వారిని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుపేద తల్లిదండ్రులు సైతం వారికి ఎంత కష్టమొచ్చినా తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని లక్షల్లో ఫీజులు కట్టి మరీ ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని, కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి ఉన్నత విద్యలు చదివి ఉద్యోగాలు పొంది అర్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్థులకు





**-సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు అందే అశోక్**
**-ఆకునూరు జడ్పీహెచ్ఎస్ లో తన కుమారుడిని చేర్పించిన అందే అశోక్**

నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఖర్చులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. త్రాగునీరు, మరుగుదొడ్లు సకల సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థులకు మంచి విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆలోచన చేసి సర్కారు బడిలో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, అశోక్, సత్యనారాయణ, శ్రీశైలం, కవిత, పాషా, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు,రవీందర్, సంతోష్ రెడ్డి, శోభారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు సూర సంపత్, అమరగొండ అయ్యల్లం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు....

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ అధ్యక్షన ఈరోజు తరిగొప్పుల మండలం అంకుశపూర్ మరియు వాచ్య తండా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు యాభై మందికి పైగా యువజన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై , రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఈరోజు అంకుశపూర్ మరియు వాచ్యతండా



గ్రామాల్లో నుండి కాంగ్రెస్ భారీగా పార్టీలో చేరడం జరిగినది, కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు, ఆయుధాల బాలరాజు, తాటికొండ ఉమా శంకర్, దిండిగల మహేష్, కుమ్మరాజుల సాంబరాజు, తదితరులు ఉన్నారు,ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ మరియు అంకుశపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న మూర్తి యాదగిరి గారు వాచ్యతండా గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య భాస్కర్ నాయక్ గారు, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జున పోసిరెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ పుస్తకాలు పంపిణీ

సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 16 :ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రుద్రాక్ష పల్లి తేదీ 16.6. 2025 యుపిఎస్ రుద్రాక్ష పల్లి పాఠశాల యందు డాక్టర్ దాసరి దివాకర్ రెడ్డి పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్, కం బాక్స్ లు మరియు గుడిపూడి దుర్గారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు... దుర్గా మెడికల్స్ శ్రీ గుడిపూడి



గాంధీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి దివాకర్ రెడ్డి గ్రామ పెద్దలు మండల విద్యాశాఖ అధికారి ఎం రాజేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు పి.సత్యనారాయణ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం చేర్యాల మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ అర్జున పట్ల పాఠశాలలో 2004... 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా కన్నుల పండుగగా, అత్యంత వైభవంగా, అంగరంగ వైభవంగా శాలువాతో, పూలదండలతో పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తపరిచారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి అనుభవాలను పంచుకున్నారు. ఆనాటి పూర్వ



ఉపాధ్యాయులు మాట్లాడారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారికి విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి లింగంపల్లి బాబు మరియు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల తర్వాత అందర్నీ కలవడం సంతోషంగా, ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులైన నరసయ్య సదానందం రాజేశం సీతారాములు ఉదయ్ ప్రకాష్ విక్రమ్ మైసయ్య త్రివిక్రమ్ శర్మ అనుపమ నవజీవన్ నరసింహులు తదితర పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగా డే పోస్టర్ ఆవిష్కరించిన నల్లగొండ జిల్లాకలెక్టర్

మనప్రజాప్రతినిధి//నల్లగొండ జిల్లా: నల్గొండ యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన ఎం.వి.ఆర్ స్కూల్ ఆవరణలో జరిగే యోగాడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు సోమవారం యోగా డే పోస్టర్ను ఆమె






ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ఆర్డిఓ అశోక్ రెడ్డి,డిఎంహెచ్వో శ్రీనివాస్,జిల్లా భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగాసమితి అధ్యక్షుడు నాగులపల్లి శ్యాంసుందర్, యోగ గురువులు కరుణాకర్, పున్న వెంకటేశ్వర్లు,కంది భ జరంగ్ ప్రసాద్,కోట్ల సైదులు, జినుగు వెంకట్ రెడ్డి, సింగం ప్రవీణ్, శివ, జినుగు జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ గ్రీవెన్స్ డే లో నల్గొండ జిల్లా ఎస్పీ

మనప్రజాప్రతినిధి//నల్లగొండ జిల్లా:ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్



**-పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.**
**-ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితుల సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి..**

స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# అంతరాష్ట్ర దొంగల అరెస్టు చేసిన నల్లగొండ పోలీస్‌లు

**నిందితుల నుండి నాలుగు లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, అర గ్రాము బంగారం స్వాధీనం గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులై, సెటిల్మెంట్ చేసుకుంటూ తిరిగి అదే నేర ప్రవృత్తి ప్రజలందరూ గుప్తనిధులు అంటూ పాత బంగారం తక్కువ ధరకే బంగారం మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా బంగారం అంటూ పలు రకాలుగా బురిడీ కొట్టించే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**



**-బంగారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్న అంతరాష్ట్ర నిందితులను వేరువేరు కేసులలో అరెస్ట్ చేసిన నల్లగొండ 1 టౌన్ పోలీస్**

**కె. శివరాం రెడ్డి, నల్లగొండ డీఎస్పీ**

మనప్రజాప్రతినిధి//నల్గొండ జిల్లా:నిందితుల నుండి నాలుగు లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు, అర గ్రాము బంగారం స్వాధీనం గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులై, సెటిల్మెంట్ చేసుకుంటూ తిరిగి అదే నేర ప్రవృత్తి ప్రజలందరూ గుప్తనిధులు అంటూ పాత బంగారం తక్కువ ధరకే బంగారం మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా బంగారం అంటూ పలు రకాలుగా బురిడీ కొట్టించే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి మొదటి కేసు తక్కువ ధరకే బంగారు బిస్కెట్ ఇస్తామని నకిలీ బంగారం అంటగట్టి మోసం చేసి ఐదు లక్షల నగదు కొట్టేసిన అంతరాష్ట్ర నిందితుడు అరెస్ట్ నల్లగొండ వన్ టౌన్ పట్టణ పరిధిలోని దేవరకొండ రోడ్ లో గల అనస్వి మెడికల్ షాప్ యజమాని అయిన వేముల రాజు, తేదీ 8/11/2024 సాయంత్రం 4 గంటల సమయంలో షాపులో ఉండగా, ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మరొక మహిళతో కలిసి వచ్చి మందులు కావాలని అడుగుతూ "నా పేరు రవి, మాది ఒంగోలు జిల్లా, ఇక్కడ బిల్డర్ గా పనిచేస్తున్నాను. నా దగ్గర కొంత పురాతన బంగారం ఉంది, దానిని నీకు తక్కువ ధరకి ఇస్తాను" అని చెబుతూ ఒక బంగారు బిళ్ళని తెచ్చి చూపించాడు. దానిలో ఒక ముక్క తీసి పరీక్షించుకోమనగా, జువెలర్స్ షాప్ కు వెళ్లి చెక్ చేయించగా ఒరిజినల్ బంగారం అని తెలిసింది. "రెండు రోజులు సమయం ఇస్తాను, ఐదు లక్షలు సర్దితే 22 తులాల బంగారం బిస్కెట్ ఇస్తానని" చెప్పినాడు. దీనికి సరే అని ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఆ బిస్కెట్ తీసుకొని మళ్లీ జువెలరీ షాప్ లో చెక్ చేయించుకున్నప్పుడు నకిలీ అని తెలిసింది. దీనితో మోసపోయానని గ్రహించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టడం జరిగింది.ఈ క్రమంలో నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశానుసారం, నల్గొండ డి.ఎస్.పి శ్రీ కె శివరాం రెడ్డి ఆధ్వర్యంలో, సి సి ఎస్ సిఐ జితేందర్ రెడ్డి మరియు వన్టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎస్సైతో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు డీఈఓ ఆఫీస్ వద్ద ఈరోజు నిందితుడిని పట్టుబడినప్పుడు విచారించగా, తన పేరు ఏ-1) బత్తుల యేసు, తండ్రి వీరయ్య, వయసు 45, కులం వడ్డెర, వృత్తి ఆటో డ్రైవర్, నివాసం వడ్డెర కాలనీ, పెద్ద కాకాని, గుంటూరు జిల్లా అని, ఆటో నడుపుతూ జల్సాలకు అలవాటు పడి, బాగా అప్పులు చేసి, ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి, బంగారం తక్కువ రేటుకు అమ్ముతానని నమ్మించి, మభ్యపెట్టి డబ్బులు కాజేసి పారిపోవాలని నిర్ణయించుకొని వివిధ ప్రదేశాలలో నేరాలు చేయడం ప్రారంభించాడు. గతంలో కుషాయిగూడ, నల్గొండలో ఇలా నేరాలు చేయగా, కేసులై జైలుకు వెళ్లి రావడం జరిగింది. ఈ క్రమంలో తిరిగి ప్రవర్తన మార్చుకోకుండా, 2024 నవంబర్ నెలలో నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో మెడికల్ షాప్ యజమానిని మోసం చేసి, తనతో పాటు తనకి తెలిసిన వ్యక్తి ఏ -2) లక్ష్మి . గుంటూరు (పరారీలో ఉన్నది) తో కలిసి ఐదు లక్షలు కొట్టేసి పారిపోయాడు. ఈరోజు పట్టుబడి చేయగా నిందితుడు చేసిన నేరం ఒప్పుకొనగా, అతని నుండి నాలుగు లక్షల నగదు, అర గ్రాము బంగారం, ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకుని జైలుకు పంపనైనది.రెండవ కేసు బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తే అదే బంగారాన్ని తక్కువ ధరకు అమ్ముతానని జువెలరీ షాప్ వ్యక్తిని నమ్మించి 1,20,000 నగదు కొట్టేసిన అంతరాష్ట్ర నిందితుడు.తేదీ 13.06.2025న నల్గొండ వన్ టౌన్ పరిధిలోని పాతబస్తీలో గల జువెలరీ షాప్ నిర్వహిస్తున్న చేపూరి గోపి కిషన్ ఫిర్యాదు మేరకు, తేదీ 11.06.2005న ఒక వ్యక్తి ఫోన్ చేసి తన వద్దకు వచ్చి "బంగారం బ్యాంకు తాకట్టులో ఉంది. మీరు డబ్బులు కట్టి విడిపిస్తే ఆ బంగారం తక్కువ ధరకు మీకు అమ్ముతాను" అని ప్రకాశం బజార్లోని యాక్సిస్ బ్యాంకులో 1,20,000 అకౌంట్లో డిపాజిట్ చేయడం జరిగింది. బంగారం గురించి అడిగితే, "ఎకౌంటు ఫ్రీజ్ అయిందని, తర్వాత డబ్బులు ఇస్తానని" మాయమాటలు చెప్పగా, మోసపోయానని దరఖాస్తు చేయగా, కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది.ఈ క్రమంలో అతనిని పట్టుబడి చేసి, అతని గురించి విచారించగా వివరాలు: పల్లె మధుకర్ రెడ్డి, తండ్రి సమ్మిరెడ్డి, వయసు 30 సంవత్సరాలు, వృత్తి ప్రైవేట్ జాబ్, నివాసం 1-29/14/ఏ పోచంపల్లి, మానకొండూరు మండలం, కళ్లెదా, కరీంనగర్ జిల్లా.మధుకర్ రెడ్డి గతంలో హైదరాబాదులోని హెచ్డిఎఫ్సి బ్యాంకులో స్టాక్ మార్కెట్ కి సంబంధించి సేల్స్ మేనేజర్ గా పనిచేసి, 2023లో జాబ్ మానేసి, జల్సాలకు అలవాటు పడి, స్టాక్ మార్కెట్లో డబ్బులు పెట్టి నష్టపోయి, ఎలాగైనా ఈజీగా డబ్బులు సంపాదించాలని బ్యాంకులో ఉన్న బంగారాన్ని డబ్బులు ఇస్తే విడిపించి తక్కువ ధరకు అమ్ముతానని మాయ మాటలు చెప్పి డబ్బులు ఎకౌంట్లో వేయించుకొని తప్పించుకొని జల్సా చేస్తుండేవాడు. మాయమాటలు చెప్పి ఇలా మోసం చేయగా మోసపోయిన వ్యక్తులు అతనిపై 1) ఘట్కేసర్ 2) జూబ్లీహిల్స్ 3) మిర్యాలగూడ 4) నిజామాబాద్ వన్ టౌన్ లో కేసు పెట్టగా, సెటిల్మెంట్ చేసుకొని, అరెస్టు అయి బెయిల్ తీసుకున్నాడు. ఈ క్రమంలో ప్రవర్తన మార్చుకోకుండా, ఇటీవల తిరిగి 1) విశాఖపట్నంలో 2) సిద్ధిపేట 3) ఉప్పల్ 4) నల్గొండ వన్ టౌన్ లో మాయమాటలు చెప్పి లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు మోసం చేసే వాడు. ఇతని వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకుని, జుడీష్యల్ రిమాండ్కు తరలించ నైనది. -నల్గొండ జిల్లా ప్రజలకు పోలీసు వారి మనవి:1) ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా కానీ నేరుగా గాని సంప్రదించి, బంగారం తక్కువ ధరకు అమ్ముతానని మాయమాటలు చెబితే, ఎట్టి పరిస్థితులలో నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు. 2)ఇలాంటి విషయాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, 100కి గాని సంబంధిత పోలీస్ స్టేషన్ గాని సమాచారం అందించాలి. 3)ప్రస్తుత పరిస్థితుల్లో బంగారం రేటు అధికంగా ఉన్నందున ప్రజలు, జ్యువెలరీ షాప్ యజమానులు జరిగే మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. ఈ రెండు కేసులను డీఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో,సిసిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వన్ టౌన్ రాజశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో, ఎస్ఐలు శివ, సైదులు, శంకర్, సిబ్బంది రబ్బాని, శ్రీకాంత్, షకీల్ తదితరులను ప్రతిభ కనబరిచినందుకు గాను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సంగారెడ్డి జిల్లాలో రెచ్చిపోతున్నా మట్టి మాఫియా



**-మాయమవుతున్న గుట్టలు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం, ప్రభుత్వ ఆదాయానికి గండి**

**సెలవుదినాలలో మరియు రాత్రి వేళ మట్టి తరలిపు**

మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో మైనింగ్ మాఫియా చెలరేగిపోతుంది. నియోజక వర్గంలో గల ఝరాసంఘం, న్యాల్కల్, కోహిర్, జహీరాబాద్, మొగుడ%శీ%పల్లి మండలా ల్లో ఎర్రమట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి, రాత్రివేళలో అధిక బరువుతో మితి మీరిన వేగం తో వాహనాలు నడపడం వలన రోడ్డు పై మట్టి జారీ పడుతుండడం వలన కొద్దిపాటి వర్షానికి ద్విచక్ర వాహనాలు జారీ పడే అవకాశాలు లేకపోలేదు. అది కాకుండా ఎలాంటి మైనింగ్ అనుమతి లేకుండా నే,ప్రభుత్వం పేద వారికీ ఇచ్చిన భూములను టార్గెట్ గా చేసుకొని వారికీ కొంత డబ్బు ఆశ చూపి కొండలుగా ఉన్న భూములను పెద్ద పెద్ద చెరువులను తలపించే విధంగా మట్టిని తవ్వుతున్నారు. మట్టి ఈ విధంగా అక్రమ రవాణా చేయడం వలన ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుంది. ప్రభుత్వ అధికారులు తుతుమంత్రాంగ చర్యలు తీసుకోవడం వలన తేలికగా తీసుకుంటున్న అక్రమార్కులు పెట్రేగిపోతున్నారు. రాత్రి వేళ టిప్పర్ డ్రైవర్ లు నడిపే స్పీడ్ కి దుమ్ము ధూళీ లో ద్విచక్ర వాహనదారులకు కష్టతరంగా మారుతుంది కాబట్టి ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకుని అక్రమ రవాణా పై కొరడా ఝులిపించాలని లేని యెడల ఎర్ర మట్టి గుట్టలు మాయమై పోవడం ఖాయం.

# పోలీసుల లక్ష్యం నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే




పాములపాడు జూన్ 17 ( మనప్రజాప్రతినిధి :-ఎం. సురేష్ కుమార్ రెడ్డి ( ఆత్మకూరు, సీ ఐ), కే. సురేష్ బాబు (పాములపాడు ఎస్ ఐ) 25 మద్యం క్వార్టర్ బాటిళ్లు, 09 మోటార్ సైకిళ్ళు స్వాధీనం.-నంద్యాల జిల్లా ఎస్పీ-అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డిఎస్పీ- ఆర్. రామంజినాయక్ సూచనలతో ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు సబ్-ఇన్స్పెక్టర్- కె.సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి పాములపాడు మండలంలోని, వానాల గ్రామంలో నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా ఆత్మకూరు రూరల్ సీఐ-ఎం.సురేష్ కుమార్ రెడ్డి, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ పాములపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని, అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి, అక్రమ మద్యం 25 క్వార్టర్ బాటిళ్లను, మరియు సరైన ధ్రువపత్రాలు లేని 09 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అనంతరం సీఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు లు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటి జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.వి.రమణ, కానిస్టేబుళ్లు ఏ.ఖాజా, జె.యాగంటి, శివ కుమార్, టావేశ్వరుడు, రసూల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//జూన్ 16 అమరావతి:-సజ్జల.రామకృష్ణారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి - వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ పొలిటికల్ అడ్వైజరి కమిటీ కో-ఆర్డినేటర్, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల.రామకృష్ణారెడ్డి 67వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకట స్వామి శుభాకాంక్షలు తెలిపార అమరావతిలోని, వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో సజ్జల. రామకృష్ణారెడ్డి ని మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి మర్యాదపూర్వకంగా కలసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చం చేతికిచ్చి ఘనంగా సన్మానించారు. ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని లబ్బి.వెంకట స్వామి ఆకాంక్షించారు. సజ్జల రాజకీయ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో అవసరం అని లబ్బి కొనియాడారు




# గ్రీవెన్స్ డే లో 23 ఫిర్యాదులు



**-బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్డే**
**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు**

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా :ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# లింగ నిర్ధారణ చేయడం నేరము



**-సి సెక్షన్ కాన్పులు తగ్గించి సాధారణ ప్రసవాలు ప్రోత్సహించలి**
**-లింగ నిర్ధారణ చేయడం నేరము**
**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత**

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ, 16 ,జూన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత గారి ఆధ్వర్యంలో స్కానింగ్ సెంటర్ల ల్లో తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో రికార్డులను పరిశీలించి, స్కానింగ్ మిషన్ల తనిఖీ, మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ, గర్భిణీ స్త్రీల వివరాలతో ఫారం ఎఫ్ ఆడిట్ లను పరిశీలించి, సి సెక్షన్ కాన్పులు తగ్గించి సాధారణ ప్రసవాలు ప్రోత్సహించవలసిందిగా సూచిస్తూ, లింగ నిర్ధారణ చేయడం నేరమని ఈ సందర్భంగా నిర్వాహకులకు తెలిపినారు. కార్యక్రమంలో డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్ పి ఓ ఎమ్ హెచ్ ఎన్, డిప్యూటీ డెమో రాజ్ కుమార్, హెచ్ ఈ బాలయ్య గార్లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అవగాహన



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మంట్రాఫిక్ నియమాలు ప్రాముఖ్యత పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిక్కబజార్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థులకు చిన్న వయస్సులోనే నేర్పించడం ద్వారా, విద్యార్థులలో క్రమశిక్షణ మరియు బాధ్యతలను గుర్తు చేస్తాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా అందరికీ సురక్షితమైన



వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నారు. అందులో భాగంగానే సోమవారం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆనంతరం నగరంలోని పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో యువత నడుస్తున్నప్పుడు లేదా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్లు మాట్లాడుతూ.. తరచుగా పరధ్యానంలో ఉంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. హెల్మెట్లు సీట్ బెల్టుల వంటి భద్రతా సామగ్రి వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వివరించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు,ఎస్సై రవి,రాము తదితరులు పాల్గొన్నారు.


# నకిలీ విత్తనాల పై ఉక్కు పాదం



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సోమవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్ధాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు అండగా జిల్లా ఎస్పీ కె నరసింహ

మనప్రజాప్రతినిది//సూర్యాపేట జిల్లా :సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎస్పి మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,



బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

రాజన్నజిల్లా/మనప్రజాప్రతినిధి తేదీ ,16,జూన్ :రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థలు నిర్వహించాలని బిసి సాధికారిత సంఘం ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు గజ్జేల రాజశేఖర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల పట్ల తమ విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని కోరారు అంతరించి పోతున్న బీసీ కుల చేతి వృత్తులవల్ల చితికి పోతున్న బీసీల బ్రతుకుల భాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అధిక నిధులు కేటాయించాలి జాబ్ క్యాలెండర్ ఊహాల్లోనే కాకుండా,ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్లతో బీసీలకు ఉద్యోగాలు కల్పించాలి విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించి, జ్యోతిబా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటా పెంచి,రాజీవ్ యువవికాసం పథకంలో ఎంపికైన వారికి నిధులు విడుదల చేయాలి కోరారు



**-ప్రభుత్వానికి గజ్జేల రాజశేఖర్ గౌడ్ డిమాండ్**

# మందకృష్ణ మాదిగకు సన్మాన సభ

మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జవహర్ నగర్:జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలి : విహెచ్ పి ఎస్, ఎమ్మార్పిస్ఁజవహర్ నగర్ భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును పొందిన మంద కృష్ణ మాదిగ కు ఈ నెల 19 హైదరాబాద్ లో వికలాంగుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన సన్మానం చేయబోతున్నామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల



సమావేశంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పి ఎస్ ఇంచార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఎం.ఎస్.పి అధ్యక్షుడు కేశపాక రామచందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో అత్యధికంగా వికలాంగులు పెన్షన్ పొందుతున్న రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలు నిలిచిపోతున్నాయని అన్నారు. దానికి కారణం ఈ రెండు రాష్ట్రాల్లో మందకృష్ణ మాదిగ నడిపిన ఉద్యమ ఫలితమే అని, ఎంతోమంది ముఖ్యమంత్రులు రాజకీయవేత్తలు రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ వికలాంగుల గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. మంద కృష్ణ మాదిగ వికలాంగులను ఏకం చేసి విహెచ్పిఎస్ సంఘాన్ని స్థాపించి పెన్షన్లు పెంచాలని పోరాటం చేయడం వల్లే ఇవాళ నాలుగు వేల రూపాయల పెన్షన్లు అందుతున్నాయని, వికలాంగులకు ఆత్మస్థైర్యం పెరిగిందంటూ, సమాజంలో గుర్తింపు, గౌరవం లభించిందని అన్నారు. ఇంత సహాయ సహకారాలు అందించిన మంద కృష్ణ మాదిగ వికలాంగులకు ఆత్మబంధువుగా మారాడని అన్నారు. అందుకే విహెచ్పిఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వికలాంగులను సమీకరించి ఈ నెల 19న హైదరాబాద్ లో పద్మశ్రీ పురస్కారం పొందిన మందకృష్ణ మాదిగ గారికి ఘన సన్మానం చేస్తున్నారని తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తెలంగాణ నలుమూలల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు కొయ్యాడ వెంకటేష్ మాదిగ మరియు జవహర్ నగర్ ఎమ్మార్పి ఎస్ నాయకులు గండి నర్సయ్య మాదిగ, పరశు రాములు మాదిగ, తిరుపతి మాదిగ, శ్రీను మాదిగ, సాయికుమార్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, రమేష్ మాదిగ, అజయ్ మాదిగ, ఐలయ్యమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# రేపే మహాధర్నా

మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జవహర్ నగర్:అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను, వనరులను కార్పోరేట్లకు కట్టబెట్ట జూసే ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు సోమవారం రోజు డిమాండ్ చేశారు. జూన్–17, 2025, మంగళవారం రోజు, ధర్నా చౌక్, ఇందిరాపార్క్ వద్ద, హైదరాబాద్ లో ఉదయం 10 గంటలకు శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. జూన్–16, 2025 న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జి.అనురాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ సీహెచ్ దశరథ, సిపిఎం వెంకటాద్రి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డి.స్వరూప, బిఎస్పీ బిత్రు యాకస్వామి, ఇఫ్టూ షేక్ షావలి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, తెలంగాణ జనసమితి భద్రగామి



**-జయప్రదం చేయాలని జవహర్ నగర్ ప్రజలకు పిలుపు.**
**-న్యూడెమోక్రసీ జి.అనురాధ అధ్యక్షతన జరిగిన శాంతి చర్చల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం.**
**-ఆకట్టుకున్న పికెఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆలపించిన విప్లవ గేయాలు**
**-పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు.**

ఆంజినేయులు, రచయిత, కవి ఎస్.కె.మీరా, పికెఎం పరమేష్, పిడిఎం రవిచారి, క్రాంతి వెంకటాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం యాదయ్య తదితర పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు హాజరై సంఘీభావం తెలియజేస్తూ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రేపు అనగా మంగళవారం రోజు ఇందిరాపార్క్ వద్ద జరిగే మహిధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్, అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు బస్టాండ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణలో బాగంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2026, మార్చి చివిరికల్లా మావోయిస్టు రహిత భారత్ గా మారుస్తామనే పేరిట కేంద్రంలో నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం అమానవీయ రాజకీయ హత్యలకు పాల్పపడుతున్నదని ఎండగట్టారు. అడవిలో ఉన్న ఆదివాసులను అంతమొందించే కుట్రలో బాగమే మావోయిస్టు అనే నెపంతో ఆపరేషన్ కగార్ పేరిట అటు ఆదివాసులను, మావోయిస్టులను గత 17 నెలల్లో సుమారు 550 మందిని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి అమానుష, చట్టవిరుద్దమైన హత్యాకాండను ఆపాలని ప్రారంభం నుండి హక్కుల సంఘాలు, బుద్ధిజీవులు, మేదావులు సూచించినప్పటికి నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం శాంతి చర్చలకు సిద్దపడక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ద హక్కుల పరిరక్షణలో బాగంగా జీవించే హక్కును కాపాడాల్సిన బీజేపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా బౌతిక దాడులవైపే మొగ్గుచూపడాన్ని శోచనీయం అన్నారు. అస్సాం, మిజోరాం, త్రిపుర తదితర ఈశాన్య రాష్ట్రాలతో పాటు కాశ్మీర్ సాయుధలతో అప్పటి పాలకులు జరిపిన చర్చల పక్రియను ఎత్తి చూపారు. ఇటీవలే పహల్గాం ఉగ్రవాదులను ఉసిగొల్పిన పాకిస్థాన్ తో చర్చలు జరిపిన ప్రభుత్వం, సమాజంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘీక విక్షతలు, ఆసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా మధ్య భారతదేశంలో ఆదివాసుల హక్కులు, అటవీ చట్టాల పరిరక్షణకు పోరాడుతున్న ఈదేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపక పోవడం భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను, చట్టాలను కాలరాయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైన ఆదివాసులను, మావోయిస్టులను మట్టుబెట్టే ఆపరేషన్ కగార్ 'అంతిమ యుద్దాన్ని' వెటంటనే ఆపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కాల్పులు విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని జరుగుతున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం గురించి వివరించారు. సిపిఐ శంకర్, దర్శనం యాదగిరి, ఎన్.నర్సింహులు, ఎల్లయ్య, కుర్మయ్య, నాని, మల్లిక, న్యూడెమోక్రసీ అరుణ, శివబాబు, యాదయ్య, మాస్ లైన్ లక్ష్మీ బాయ్, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బిఎస్పీ సుప్రీయరెడ్డి, సుజాత తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరలో పికెఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆపరేషన్ కగార్ పై స్వయంగా రచించి, ఆలపించిన విప్లవ గేయాలు ప్రజలను, ఉద్యమ సంస్థలకు చెందిన నేతలను, కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# శ్రీ దుర్గ భవాని ఉత్సవాలు

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట : –భవిషవాణి చెప్పిన జోగిని స్వరూప మృగశిర కార్తెలు పురస్కరించుకొని చేగుంట మండల పరిధిలోని చందాయ్ పేట గ్రామంలో వెలిసిన దుర్గ భవాని ఉత్సవాలు, ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం లింగమయ్య దగ్గర చాకలి



పోతరాజు, గావు పట్టడం., అనంతరం దుర్గామాత ఆలయం వద్ద జోగిని స్వరూప భవిష్యవాణి, మాలపూత రాజు ద్వారా గావు రంగప్రవేశం, పొలిమేర చుట్టూ సరువు గంప,తీయడం జరిగింది, అనంతరం ఆలయం వద్ద కొండూరు విజయ కుమార్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు,ఉదయం నుండి శ్రీ రేణుక దుర్గమ్మ అమ్మవారికి అత్యంత సుందరంగా వివిధ పుష్పాలతో, అలంకరణ, విశేషాలంకరణ,ప్రత్యేక పూజలు జరిగాయని తెలిపారు. అనంతరం అమ్మ వారిని సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజి రెడ్డి, అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, వీరిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది ,ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# చిల్లేపల్లి టోల్గేట్ పై బగ్గుమన్న ప్రజాసంఘాలు

నేరేడుచర్ల //మన ప్రజాప్రతినిధి: చిల్లేపల్లిటోల్గేట్ యాజమాన్యం సానుకూల ధోరణితో ఆలోచించి ప్రజలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని లేని పక్షాన అనేక నిరసనలు చేయాల్సి వస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనంజయ నాయుడు, టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రాపోల్ నవీన్ చిలకరాజు శ్రీను ఏ లక్ష్మి జీలకర్ర రామస్వామి కొమరాజు వెంకట్ అరుణ్ కుమార్ వడ్లమూడి ఉపేందర్ ఎడవల్లి నర్సిరెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, పరిక భరత్ హుస్సేన్ అక్బర్ అన్నారు.



**-టోల్గేట్ యాజమాన్యం సానుకూల ధోరణి అవలంబించాలి**
**-రాస్తారోకోలో ప్రజాసంఘాల డిమాండ్**

# రైతు నేస్తం ప్రోగ్రాం

మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా చేగుంట : మెదక్ జిల్లా, చేగుంట మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించినటువంటి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం హెల్త్ కార్డులు, ఇవ్వడం హర్షనీయమని భూసార పరీక్షలు నిర్వహించి,ఏ భూమిలో ఏ పంట వేస్తే మొలకెత్తుతాయో,వ్యవసాయ శాఖ, అధికారులు వచ్చే సర్వే చేయించి,రైతులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధవి, కళ్యాణి, భూపాల్, రేణుక, మరియు చేగుంట బిజెపి



మండల అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు, కుమ్మరి నర్సింలు, రమేష్, మేకల రమేష్, చింతాల భూపాల్, చంద్రశేఖర్ గౌడ్, హరి శంకర్, బక్క సాయి బాబా, సోమ సురేష్, రతన్, బిక్షపతి, బాహుబలి నాగరాజు,ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి...



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు. వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వరరావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నాగరాజుపల్లి లో విషాదం నెలకొంది



## -ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

నంగునూరు //మనప్రజాప్రతినిధి :సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లిలో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి బావిలో పడి మృతి చెందాడు. సోమవారం జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజయ్య అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం తన బావి దగ్గరకు వెళ్ళాడు. ఈ క్రమంలో తాను కాలు జారి బావిలో పడిపోయినట్లు ఆనవాళ్లను బట్టి గుర్తించారు. వ్యవసాయ బావిలో మృతుడి చెప్పులు కనిపించదంతో రాజయ్య బావిలో పడినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ ఆసిఫ్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు రెండు గంటల గాలింపు చర్యల అనంతరం ముక్కెర రాజయ్య మృతదేహాన్ని బావిలో నుంచి వెలికి తీశారు. మృతునికి భార్య సత్తవ్వ, ముగ్గురు కూతుర్లు రమ్య, కోమల, అనితతో పాటు కుమారుడు అనిల్ ఉన్నారు. ముక్కెర రాజయ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో నాగరాజుపల్లి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు రాజగోపాల్ పేట పోలీసులు.




# న్యూ జనరేషన్ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రభంజనం...




మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా: నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మే 2025 పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి న్యూ జనరేషన్ కళాశాల విద్యార్థులు మరో మరో మారు విజయకేతనం ఎగురవేశారు...ఫలితాల్లో...ప్రథవ ం సంవత్సరం మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ విభాగం నందు 500 మార్కులకు గాను చెని బిందు శ్రీ 492 మార్కులు , షాజియా 476,కోణం శృతి 469 మార్కులు మరియు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ విభాగం నందు చెరుకు భవ్య 471 మార్కులు , పిల్లి స్నేహ రితిక 459 మార్కులు %డడ% కంప్యూటర్ సైన్స్ విభాగం నందు 500 మార్కులకు గాను పేర్న మనీష 489 మార్కులు, ఎడ్ల సంధ్య 483 మార్కులు ,కడమంచి అంజలి 481 మార్కులు ...మరియు ఎలక్ట్రికల్ టెక్నిషియన్ విభాగంలో 427 మార్కులు భాషమైన సందీప్ జక్కుల అజయ్ 417 మార్కులు, నీల రాకేష్ 408 మార్కులు సాధించి విజయ దుందుభి మ్రోగించారు... కళాశాల డైరెక్టర్ భవాని మేడమ్ %డడ% ప్రిన్సిపాల్ మురళీధర్ గారు అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు... ఇంతటి ఘన విజయం సాధించుట కృషి చేసిన కళాశాల లెక్చరర్లకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# భూ వివాదము లో హత్యా ప్రయత్నం కేసులో 9 మంది అరెస్ట్ రిమాండ్



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా తేదీ, 16,జూన్ :ఈ సందర్భంగా సిరిసిల్లి టౌన్ ఇన్స్పెక్టర్ కె. కృష్ణ గారు మాట్లాడుతూ .... సిరిసిల్లలోని చంద్రంపేటకు చెందిన కొలకాని అంజయ్య మరియు అతని అన్న కొడుకులైన కొలకాని నాగరాజు మరియు కొలకాని శ్రీనివాస్ కు గత కొన్ని రోజుల నుండి ఇంటి వద్ద గల భూమి గురించి నాగరాజు ఇల్లు కట్టుకునే విషయంగా గొడవలు అవుతుండగా, అట్టి గొడవలను మనసులో పెట్టుకొని అంజయ్య వాళ్ళ కుటుంబాన్ని చంపితే భూమి మొత్తం వాళ్ళకే చెందుతుందని నాగరాజు మరియు శ్రీనివాస్ అనుకోని నాగరాజు తన మామ అయిన మారుపాకకు చెందిన వేముల పెద్ద భూమయ్య, అతని కొడుకులైన వేముల నాగరాజు, వేముల ప్రశాంత్ మరియు పెద్ద భూమయ్య బామ్మర్ది వేముల అలియాస్ గుండు మల్లేశం అను వారిని చంద్రం పేటకు పిలిపించుకొని పథకము వేసుకొని నాగరాజు కు వచ్చిన ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి భూమిని చదును చేయుటకు జెసిబి, ని తెప్పించగా దానిని కోలకాని అంజయ్య కుటుంబ సబ్యులు తమ భూమిలో ఇల్లు కట్టవద్దని జెసిబి, ని వెళ్లగొట్టగా దాని విషయంగా ఇరు కుటుంబాల మద్య గొడవ జరుగగా, ముందుగా వేసుకున్న పథకం ప్రకారం కొలకాని నాగరాజు, కొలకాని శ్రీనివాస్, కొలకాని మంగ భర్త, నాగరాజు, కొలకాని మమత భర్త, శ్రీనివాస్, కొలకాని ఎల్లవ్వలు కలిసి అంజయ్య కుటుంబ సభ్యులను భూతు మాటలు తిట్టగా మారుపాకకు చెందిన వేముల పెద్ద భూమయ్య, అతని కొడుకులైన వేముల నాగరాజు, వేముల ప్రశాంత్ లు పర్శరాములును దొరక బట్టగా కొలకాని శ్రీనివాస్ పర్శరాములుని కత్తితో పొడిచినాడని, నాగరాజు అంజయ్యను అతని భార్య లచ్చవ్వను బండ రాయితో కొట్టగా రక్త గాయాలు అయినాయని, నిందితులు అందరు కలిసి ఫిర్యాది కుటుంబ సబ్యులపై హత్యా ప్రయత్నం చేసినారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితులు అందరినీ పట్టుకొని రిమాండ్ కు తరలించనైనది. నిందితుల వివరాలు. 1.కొలకాని శ్రీనివాస్ తండ్రి!! కి!!శే!!నర్సయ్య, వయస్సు: 40 సం!!లు, చంద్రంపేట్, సిరిసిల్ల 2.కొలగాని నాగరాజు తండ్రి!! కి!!శే!!నర్సయ్య, వయస్సు: 43 సం!!లు, చంద్రంపేట్, సిరిసిల్ల 3.కొలగాని మంగవ్వ భ!! కొలగాని నాగరాజు, వయ్యాస్సు, 37 సం!!లు, చంద్రంపేట్, సిరిసిల్ల 4.కొలగాని మమత బర్త!! శ్రీనివాస్, వయస్సు, 30 సం!!లు, చంద్రంపేట్, సిరిసిల్ల 5.కొలగాని యెల్లవ్వ బర్త!! కి!!శే!! నర్సయ్య వయస్సు 64 సం!!లు, చంద్రంపేట్, సిరిసిల్ల. 6.వేముల పెద్ద భూమయ్య, తండ్రి!! కి!!శే!! రాములు, వయస్సు: 58 సం!!లు, మారుపాక గ్రామము, వేములవాడ అర్బన్ మండలము 7.వేముల నాగరాజు తండ్రి: పెద్ద భూమయ్య, వయస్సు: 24 సం!!లు గ్రా!! మారుపాక. 8.వేముల ప్రశాంత్, తండ్రి: పెద్ద భూమయ్య, వయస్సు: 23 సం!!లు గ్రా!! మారుపాక,9.వేముల ఏ గుండు మల్లేశం తండ్రి: ఎల్లయ్య,వయస్సు 43 సం!!లు, గ్రా!! మారుపాక గ్రామముఏవైనా భూ సమస్యలు, సివిల్ తగాదాలు ఉంటే సామరస్యంగా పరిస్కరించుకోవాలి ఇట్టి సమస్యల గురించి సంబందిత కోర్టులో ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలి. కాని ఎవరికి వారుగా బౌతీక దాడులకు పాల్పడిన బెదిరింపులకు దిగిన, భూతాగదాల విషయములో అనవసరంగా గొడవలు పడితే చట్టపరంగా కటిన లిచర్యలు తీసుకోబడుతాయని సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ హెచ్చరించినారు.

# మహాసభలను జయప్రదం చేయండి



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి : ఈనెల 21, 22న నిజామాబాద్ లో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సత్తుపల్లి సింగరేణి బెల్ట్ క్లీనింగ్ సమంత క్యాంప్ దగ్గర మహాసభ పోస్టల్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లింపు చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాలి కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవోలను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమని రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ చేసిన ఐదు జీవోలు కూడా నేటికీ గెజిట్ ముద్రించకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు. ఒకపక్క ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న శ్రామికుల వర్గానికి తక్షణమే సరిపడే వేతనాలు పెంచాలని పెండింగ్ లో ఉన్న కార్మికుల కనీస వేతనం జీవో విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశము లో సంఘటిత అసంఘటిత రంగాలలో సుమారు 42 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని అందులో కేవలం ఏడు కోట్ల మంది కార్మికుల సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాలు అమలు అవుతున్నాయని మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెళ్ళదీస్తున్నారని వారు అన్నారు. తెలంగాణలో మా సంస్థ పనిచేస్తున్న రంగాలు సింగరేణి, బిడి ,భవనం, జిపి ,కేజీబీవీ ,మున్సిపాలిటీ ,హమాలి, ఆటో అండ్ మోటార్స్, అంగన్వాడి లో ఆశ వర్కర్లు ,మిషన్ భగీరథ ,హాస్పిటల్ వర్కర్స్ తదితర వర్కర్స్ తో సంఘం నిర్మాణాలు కలిగి ఉన్నాయని వారి హక్కుల కొరకు పోరాటం నిర్వహిస్తున్నామని రెగ్యులర్ గా కార్మికులకు వేతన ఒప్పందాలను చేస్తున్నామని వారు తెలిపారు. గత శతాబ్ద కాల ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టియుసిఐ మొదటి మహా సభ నిజాంబాద్ నుండి నిర్వహిస్తున్నామని దీనిలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, శ్రీనివాస్, సురేష్, రమేష్,శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.